# డలాస్(యు.ఎస్.ఎ)లో అంతర్జాతీయ యోగ దివస్

'మహాత్మా గాంధీ మెమోరియల్ ఆఫ్ నార్త్ టెక్సాస్', డలాస్, అమెరికా వారు 'ఆర్ట్ ఆఫ్ లివింగ్ ' వారితో సంయుక్తంగా, జూన్ 19వ తేదీన అంతర్జాతీయ యోగ దివస్ ను నిర్వహించారు.

90 డిగ్రీల వేడిమిని సైతం లెక్క చేయకుండా 500 మంది యోగా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

ఔత్సాహికులంతా ఒక గంట సేపు ప్రాణాయామము, యోగాసనాలు,మెడిటేషన్ అభ్యాసం చేసారు.

శ్రీ రావ్ కల్వల, సెక్రటరీ, ఈ సందర్భంగా మాట్లాడుతూ యోగాకు ఎంతో ప్రాముఖ్యత నిచ్చిన మహాత్ముడి మెమోరియల్ వద్ద ఈ యోగా కార్యక్రమం నిర్వహించటం చాలా ముదావహం అనీ, ఆరోగ్యంగా ఉండటానికి ప్రపంచ ప్రజలంతా ఇప్పుడు భారతీయ యోగాను అనుసరిస్తున్నారని, ఒక్క అమెరికాలోనే మూడున్నరకోట్ల ప్రజలు యోగాను అభ్యసిస్తున్నారని చెప్పారు. మెమోరియల్ చైర్మన్ శ్రీ తోటకూర ప్రసాద్ సేవలను ఆయన కొనియాడారు. ■







